
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 99 | శుక్రవారం 17 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# నరసరావుపేటలో బ్యాంకుల రుణ మేళా



**హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు.. నరసరావుపేటలో క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమం**

**పాల్గొన్న సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలగ౧వివిధ రంగాల లబ్ధిదారులకు రుణాలను పంపిణీ చేసిన నేతలు**

**యూనియన్ బ్యాంక్ అందించిన అంబులెన్సులను జెండా ఊపి ప్రారంభం**

**ఈ కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లను అందజేసిన చంద్రబాబు, నిర్మల**





కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ పల్నాడు జిల్లా నరసరావుపేటలో పర్యటించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఏర్పాటు చేసిన 'క్రెడిట్ అవుట్‌రీచ్' కార్యక్రమంలో వీరిద్దరూ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేదికగా వివిధ రంగాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమకూర్చిన అంబులెన్సులను ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం, బాలికలకు సైకిళ్లను అందజేసి వారిని ప్రోత్సహించారు. రాష్ట్ర ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు, ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో నిర్మలా సీతారామన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆమెకు సాదర స్వాగతం పలికారు. భేటీ అనంతరం ఇరువురు నేతలు కలిసి నరసరావుపేట పర్యటనకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలు బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్న ఆలయంలో
# శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

**అంకుశం న్యూస్ తిరుమల జూలై 17**



తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర పాల్గొన్నారు. ముందుగా ఉదయం 7 గంటలకు బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీ విష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో, ఇతర ఉన్నతాధికారులు వెంట వచ్చారు. నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామివారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరించారు. తదనంతరం శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాద వస్త్రంతో ”పరివట్టం”(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు శ్రీశ్రీశ్రీ - మిగతా2లో

# ముస్తాబైన మంగళగిరి రైల్వే స్టేషన్

- వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- అమృత్ భారత్ పథకం కింద రూ.12.56 కోట్లతో అభివృద్ధి పనులు
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి లోకేశ్
- దేశవ్యాప్తంగా రూ.5,470 కోట్ల విలువైన రైల్, రోడ్డు ప్రాజెక్టులకు శ్రీకారం



# రాగుల సేకరణకు జూలై 31 వరకు గడువు పొడిగింపు

**మంత్రి సవిత వినతితో సానుకూల నిర్ణయం తీసుకున్న పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**అంకుశం ప్రతినిధిపెనుకొండ జూలై 17**



సత్యసాయి జిల్లాతో పాటు రాష్ట్రంలోని రాగులు పండించిన రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, 2025--26 రబీ సీజన్‌కు సంబంధించిన మిగిలిన రాగుల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అలాగే రాగుల సేకరణ గడువును 2026 జూలై 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాగులు సాగు చేసిన రైతులకు తమ ఉత్పత్తిని ప్రభుత్వానికి విక్రయించే అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవిత ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతుల సమస్యను సానుకూలంగా పరిగణించిన మంత్రి నాదెండ్ల మనోహర్ అవసరమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రాగుల రైతులకు గణనీయమైన ఊరట లభించనుంది. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, ఇతర మార్గదర్శకాలను పాటిస్తూ, నిర్ణయించిన గడువులోపు సమీప సేకరణ కేంద్రాలకు తమ రాగులను తీసుకువచ్చి విక్రయించుకోవాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించిన 5,000 మెట్రిక్ టన్నుల (మీ) రాగుల సేకరణకు అదనంగా, మరో 2,500 మెట్రిక్ టన్నుల (మీ) రాగుల సేకరణకు కూడా అనుమతి ఇచ్చింది. దీంతో మొత్తం 7,500 మెట్రిక్ టన్నుల (మీ) రాగులను ప్రభుత్వం సేకరించనుంది.. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వారి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి





ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూలై 17:** తలుపుల మండల పరిధిలోని వేపమావ్ పేట గ్రామంలో పిఎండిఎస్ (గ్రావీణా) పద్ధతిలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక మహిళా రైతు నాగిరెడ్డి సంధ్యారాణి (భర్త ఎన్. రామకృష్ణారెడ్డి) తనకున్న 1.60 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను ,ఈ వినూత్న పద్ధతిలో సాగు చేస్తున్న పంట పొలాలను ఆయన తిలకించారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ (ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్) పద్ధతి ద్వారా సాగు చేయడం వల్ల కలిగే లాభాలను, ఆ విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి (ఇూూ) కృష్ణయ్య కలెక్టర్ కి క్షుణ్ణంగా వివరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత 'ఎల్ నినో' ప్రభావం కారణంగా వర్షభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులెవరూ భూములను వృథాగా ఎండబెట్టకుండా ఈ పిఎండిఎస్ పద్ధతిలో పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. తక్కువ నీటితో, ప్రకృతి సిద్ధంగా ఎక్కువ లాభాలు అర్జించే ఈ విధానం వైపు రైతులందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. రైతుల్లో నూతనోత్తేజం నింపుతూ, క్షేత్రస్థాయిలో వ్యవసాయ పనులను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ చూపారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనుల పరిశీలనలో భాగంగా, కలెక్టర్ గారు స్వయంగా పొలంలోకి దిగి రైతులతో ముచ్చటించారు. అనంతరం ఆయన స్వయంగా వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలను విత్తారు.కలెక్టర్ గారి సరళతను, వ్యవసాయ పనుల పట్ల ఆయన చూపిన ఆసక్తిని చూసి స్థానిక రైతులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సాగులో మంచి దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా అధికారులకు, రైతులకు దిశా నిర్దేశం చేశారు.

అదేవిధంగా తలుపుల మండ కేంద్రంలో విత్తన వేరుశనగ పంపిణీ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గారు జిల్లాలోని రైతులందరికీ నాణ్యతల రాజీ లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడానికి అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ కలావతి ,డిఎఒ కృష్ణయ్య,తలుపుల తహసీల్దార్ మురళీ కృష్ణ , ఎంపీడీవో,మండల వ్యవసాయ అధికారి,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఇతర మండల అధికారులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

# తిరుమల వెంకన్న ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

-మొదటిపేజీ తరువాయి

పెద్ద జీయంగారికి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయంగారికి, టీటీడీ తరపున ఈవోకి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. "రూపాయి" హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది. వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు :సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి -- ఏప్రిల్ నెలలకు మార్చారు. సాయంత్రం పుష్పపల్లకీపై స్వామి, అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి,



బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, దివాకర్ రెడ్డి, సివిఎస్వో మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టాలన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులపై ఇది అదనపు భారాన్ని మోపుతుందని, వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం విచారణ సందర్భంగా కోర్టు కీలకమైన మౌఖిక వ్యాఖ్యలు చేసింది. తమిళనాడులో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టడం సరికాదు. ఆ వయసులో విద్యార్థులు ఇప్పటికే తీవ్రమైన విద్యా ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అటువంటి సమయంలో కొత్త భాషను ఎందుకు పరిచయం చేస్తారు? అవసరమైతే ఆరో తరగతి నుంచే దీని అమలు చేయండి" అని జస్టిస్ నాగరత్న కేంద్రానికి సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షల తాలూకు ఒత్తిడి ఎనిమిదో తరగతి నుంచే మొదలవుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న సీబీఎస్ఈ నూతన నిబంధనల ప్రకారం, 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండటం తప్పనిసరి. ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు, దీని అమలుపై స్టే ఇచ్చేందుకు మాత్రం అప్పట్లో నిరాకరించింది. తమిళనాడులో ద్విభాషా విధానం అమల్లో ఉన్న నేపథ్యంలో, నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కోర్టు ప్రత్యేకంగా ప్రస్తావించింది. త్రిభాషా సూత్రంలో హిందీ తప్పనిసరి కాదని, సంస్కృతం లేదా ఇతర ప్రాంతీయ భాషలను ప్రత్యామ్నాయాలుగా పరిశీలించవచ్చని పేర్కొంది. నవోదయ విద్యాలయాలకు భూ కేటాయింపులపై తగిన నిర్ణయం తీసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వానికి ఆగస్టు 11 వరకు సమయం ఇచ్చింది. ప్రస్తుత విచారణలో కోర్టు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ధర్మాసనం చేసిన మౌఖిక వ్యాఖ్యలు విద్యా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

## 'హర్మూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు'

అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమైన వేళ హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకల విషయంలో భారత ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. హర్మూజ్ గుండా రాకపోకలు సాగించే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదని సముద్రయాన నియంత్రణ సంస్థ(డీజీఎంఏ) స్పష్టంచేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఈ ఆదేశాలను అమలు చేయాలని నౌకల యజమానులు, నిర్వాహకులు, రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్స్ సంస్థలకు నిర్దేశించింది. గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు దిగజారుతున్న వేళ భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంఏ వివరించింది. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధితో పాటు పరిసర ప్రాంత జలాల్లో నిఘాను పెంచాలనీ నావిగేషనల్ హెచ్చరికలు, భద్రతాసలహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఐఎస్?పీఎస్? కోడ్‌ను కఠినంగా అమలు చేయాలని సూచించింది. నౌకాయానానికి సంబంధించిన అంతర్జాతీయ నియామవళిని కచ్చితంగా పాటించాలని పేర్కొంది. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన వివరాలను షేర్? చేసింది. గల్ఫ్? ప్రాంతంలో మారుతున్న పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని తెలిపింది.

**ఆ నౌకలు నేవిగేషన్ హెచ్చరికలను పట్టించుకోలేదా?**

కాగా అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో ఘర్షణలతో కూడిన హర్మూజ్ జలసంధిలో అనేక వాణిజ్య నౌకలు దాడులకు గురవుతున్నాయి. తాజాగా యూఏఈ నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ఇద్దరు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆ రెండు నౌకలు నేవిగేషన్? హెచ్చరికలను విస్మరించినట్లు సమాచారం. అలాగే, ఇటీవల ఒమన్? తీరంలో జీఎఫ్?ఎస్? గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్? దాడి చేసింది. ఆ దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. తాజాగా అతడు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన అనంతరం అతడిని కాపాడేందుకు చర్యలు చేపట్టినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది.

## బ్రిడ్జి కింద ఉన్న బంకులను తొలగించద్దని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ నగర కమిటీ...



**అంకుశం న్యూస్, అనంతపురం, జులై : 17** గత మూడు రోజుల క్రితం అనంతపురం నగరపాలక సంస్థ అధికారులు బళ్ళారి రోడ్డు బ్రిడ్జి కింద ఉన్న బంకులను తొలగించాలని నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి రామిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి నేషనల్ హైవే బళ్ళారి రోడ్డు బ్రిడ్జి కింద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ నూరు కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నాయని ఇప్పుడు నగర సుందరీకరణలో భాగంగా వారిని తొలగించాలని ప్రభుత్వం భావించడం దారుణమని విమర్శించారు. అనంతపురం జిల్లా కరువు జిల్లాగా పేరు పొందిందని అటువంటి జిల్లాలో ఉపాధి లేక ఏదో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ బతుకుతున్న వారిని వెళ్లగొట్టాలని భావించడం తగదని దీనిని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారులను తొలగించి బడా కంపెనీలకు ఊడిగం చేసే విధంగా నిర్ణయాలు చేస్తున్నాయని పేదలు ఓట్లు వేస్తేనే మీరు అధికారంలో ఉన్నారని ఏ రిలయన్స్ వాడో ఆదాని, అంబానీ లేదా డీమార్ట్ వాళ్ళు ఓట్లు వేస్తే మీరు అధికారంలో లేరని కావున ఇప్పటికైనా పేదలను దృష్టిలో ఉంచుకొని పాలన చేయాలని తెలిపారు. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చి అక్కడ ఉన్నటువంటి బంకులను తొలగించరాదని కోరారు. మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు గారు మాట్లాడుతూ ఇది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అక్కడ ప్రభుత్వమే కంటైనర్లు నిర్మించి పొదుపు సంఘాలకు అప్పగిస్తామని చెప్పారు.దీనిని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్నటువంటి వారికే మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని, రాజకీయ దళారులకు అవకాశం ఇవ్వరాదని కోరారు. అలా చేస్తే సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని తెలిపారు. కమిషనర్ గారు మాట్లాడుతూ మీరు చెప్పిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అప్పటిదాకా అక్కడ ఉన్నటువంటి బంకులను తొలగించమని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ముర్తుజా, వెంకటనారాయణ, వలి, నగర కమిటీ సభ్యులు లతీఫ్, దస్తగిరమ్మ, గోవింద రాజులు, ప్రసాద్, రఫి,సుధీర్, వుసేనప్ప, టింకర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులతో కలసి " జగన్ 2.0 సూపర్ యాప్ " ను ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి....




**అంకుశం న్యూస్,అనంతపురం, జులై : 17** వైయస్సార్ సీపీ నాయకత్వానికి, కార్యకర్తలకు మధ్య అనుసంధాన వేదికనే "జగన్ 2.0 సూపర్ యాప్" అని అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురము లోని హెచ్ ఎల్ సి కాలనీలో ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు జగన్ 2.0 సూపర్ యాప్ ను పార్టీ శ్రేణులతో కలసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైయస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ అణచివేసే ధోరణిలో వ్యవహరిస్తోందన్నారు. కూటమి కుట్రలను తిప్పికొడుతూ వైయస్సార్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు మధ్య అనుసంధానంగా ఉండాలనే సదుద్దేశంతో "జగన్ 2.0 సూపర్ యాప్" ఏర్పాటు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న దురాగతాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ "జగన్ 2.0 సూపర్ యాప్ " ను డౌన్లోడ్ చేసుకోవాలని పార్టీ శ్రేణులకు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు....

## ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై:** బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో వైయస్ఆర్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం సెక్రటరీ, మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి దంపతుల సమక్షంలో పోతుల ప్రసాద్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రసాద్ రెడ్డికి సూర్యనారాయణ రెడ్డి దంపతులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వైయస్ఆర్‌సీపీ బలోపేతానికి ప్రసాద్ రెడ్డి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలీసులకు 10 లక్షల విలువైన అత్యాధునిక ల్యాప్‌టాప్‌లు

## ఫోర్టినెట్ ఎం.డి కిశోర్ ను అభినందించి శాలువాతో సన్మానించిన జిల్లా ఎస్పీపి.జగదీష్





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 17** ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ అయిన లిఫోర్టినెట్‌లి తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా పోలీసులకు రూ.10 లక్షల విలువైన 20 అత్యాధునిక ల్యాప్‌టాప్‌లను విరాళంగా అందించింది. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్‌లి, లిలిఏజీఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎ.జి. అనిల్ కుమార్తో కలిసి ఈ ల్యాప్‌టాప్‌లను జిల్లా ఎస్పీ పి. జగదీష్, కు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్, మాట్లాడుతూ...ఫోర్టినెట్ సంస్థ అందించిన ఈ ఉదార సహకారం పోలీసు శాఖకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రక్షక్ స్కూల్‌తో పాటు సైబర్ క్రైమ్ విభాగం సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఈ పరికరాలు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ ల్యాప్‌టాప్‌లు లిలిరక్షక్ స్కూల్లో డిజిటల్ విద్యా సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, జిల్లా పోలీసుల లిలిసైబర్ క్రైమ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి సైబర్ నేరాల నియంత్రణలో అనంతపురం పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఈ సహకారం ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్‌లిలి మాట్లాడుతూ, సమాజంలో సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు, ముఖ్యంగా పోలీసు వ్యవస్థను డిజిటల్‌గా మరింత బలోపేతం చేయడానికి తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. అనంతపురం జిల్లా పోలీసులకు మరో లిరూ.40 లక్షల విలువైన హైఎండ్ ల్యాప్‌టాప్‌లను పది రోజుల్లో అందజేయనున్నట్లులి ప్రకటించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన లిలిఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ కు, అలాగే ఈ సీఎస్ఆర్ కార్యక్రమాన్ని అనంతపురం పోలీసులకు అందేలా సమన్వయం చేసిన లిలిఏజీఎస్ ఫౌండేషన్ ఎ.జి. అనిల్ కుమార్ కు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ వ్యవస్థలు కలిసి పనిచేస్తే సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

# తూర్పు నియోజకవర్గంలో 14 కోట్ల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





### డివిజన్లలో రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసిన ఎంపీ కేశినేని చిన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 17** విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని 2,3,4,5 డివిజన్ల లో రోడ్డు పనులకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మరియు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ కలిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ఈరోజు విజయవాడ తూర్పు నియోజకవర్గం లో 14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని రోడ్లు వేసిన డ్రైనేజీ పనులు చేసిన ఇతర అభివృద్ధి పనులు ఏది చేయాలన్న ఆ పనులు జరగాలన్న ఒక్క తెలుగుదేశం మరియు కూటమి ప్రభుత్వంలోనేనని ఎంపీ చిన్ని అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ముఖ్యమంత్రి కార్యాలయమును ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేసే విధంగా ఎప్పటికప్పుడు నిరంతర ప్రయత్నం చేస్తూనే ఉన్నామని తెలిపారు. కొండ ప్రాంతంలో ఉన్న ప్రజలకు త్వరలో గొప్ప శుభవార్త చెప్పబోతున్నామని కొండ ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు త్వరలో ఇళ్ల పట్టాలు రెగ్యులరైజ్ చేయబోతున్నామని దీని ద్వారా ఎంతోమంది కొండ ప్రాంత ప్రజలకు మేలు జరగబోతుందని వారి చిరకాల కోరిక తీర్చిన ప్రభుత్వంగా కూటమి సర్కార్ నిలుస్తుందని అన్నారు.

నేడు రాయనపాడు రైల్వే స్టేషన్ కూడా అత్యంత వైభవోపేతంగా కూటమి ప్రభుత్వ సహాయ సహకారాలతో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క లక్ష్యంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రాయనపాడు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేసినట్లు ఎంపీ తెలిపారు వచ్చే మార్చి లేదా ఏప్రిల్ నెలలో గుణదల రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని తెలిపారు త్వరలో రెండు ఆర్వో బీ లు కూడా ప్రారంభిస్తున్నామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విజయవాడ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నాయని, పదవిని అనుభవించిన నాయకులు ఈ తూర్పు నియోజకవర్గ ప్రాంతంలో చాలామంది ఉన్న వారు ఎవరు ఈ ప్రాంతం అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు విజయవాడ ప్రాంతం అనగానే అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు అభివృద్ధిలో ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు...

# ఈనెల 24వ తేదీన మెగా పేరెంట్ - టీచర్ మీట్

### జిల్లాలో 1,724 పాఠశాలల్లో మెగా పీటీఎం నిర్వహణ..

### విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా మెగా పీటిఎం కార్యక్రమంలో పాల్గొనాలి

### సమన్వయంతో ఈ నెల24న జరగబోవు మెగా పేరెంట్ టీచర్ మీట్ కార్యక్రమం నిర్వహణ

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్అనంతపురం, జులై 17 :** ఈనెల 24వ తేదీన మెగా పేరెంట్ - టీచర్ మీట్ (మెగా పీటీఎం) కార్యక్రమం జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించబడుతుంది అని, సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మెగా పేరెంట్ టీచర్ మీట్ (మెగా పీటీఎం)పై ఇంచార్జి డిఈఓ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రాబోయే 24వ తేదీ శుక్రవారం రోజు మెగా పేరెంట్ - టీచర్ మీట్ (మెగా పీటీఎం) నిర్వహిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 1,724 పాఠశాలల్లో మెగా పీటీఎం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో 10,499 మంది ఉపాధ్యాయులు, 1,28,644 తల్లిదండ్రులు, 1,67,434 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. ప్రభుత్వం తరపునుంచి గతేడాది ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో మొదటిసారి మెగా పీటీఎం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను రాబోయే రెండు మూడు రోజుల్లో ఉపాధ్యాయులు ఆహ్వానిస్తారని తెలిపారు. మినిట్ టు మినిట్ కార్యక్రమంను ప్రభుత్వం తరపు నుంచి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకి సంబంధించి అంటే రాబోయే సంవత్సరంలో, ఇంతకు ముందు సంవత్సరంలో ఏ విధంగా చదివి ఉన్నారు, అదే కాకుండా రాబోయే సంవత్సరంలో ఏం చేయబోతున్నాము అన్నది అక్కడ తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా మాట్లాడడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్యారంటీడ్ ఫంక్షనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (జిఎఫ్ఎల్ఎన్) గతేడాది 75 రోజుల పాటు ఒక కార్యక్రమం చేయడం జరిగిందని, విద్యార్థులు మొదటి స్థాయిలో ఏ విధంగా ఉన్నారు, వాళ్ళకి మాథ్స్ కానీ, బేసిక్ లాంగ్వేజ్ కానీ, తెలిసిన విషయాలు ఎంతవరకు తెలిసి ఉన్నాయి, ఎంతవరకు ఇంప్రూవ్ చేయగలిగాము అనే దానిపై వివరించడం జరుగుతుందన్నారు. గత ఏడాది ఎక్కువ మంది తల్లులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని, ఈ ఏడాది విద్యార్థుల తల్లులతోపాటు తండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఎక్కడికక్కడ పాల్గొనాలన్నారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులకు ఎంపిడిఓ, ఎంఇఓ లు తెలిపి పాల్గొనేలా చూడాలని తెలిపారు.

- అనంతరం మధ్యాహ్నం 12:45 గంటల నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంలో అందరూ పాల్గొననున్నారు. దీంతో ఈ కార్యక్రమం ముగియనుంది.

## గ్రంధాల యాల అభివృద్ధికి కృషి

### జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బి.వెంకటనారాయణ



**అంకుశం న్యూస్అనంతపురం ,జులై 17:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోనిగ్రంధాలయాలనుఅభివృద్ధి పథంలో తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామని అనంతపురం జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ బి .వెంకటనారాయణ (బి . వెంకట్) తెలిపారు. శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోనిగ్రంథాలయ సంస్థ చైర్మన్ ఛాంబర్ లో ఉమ్మడి జిల్లా గ్రంధాల సంస్థ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2026 - 27 వార్షిక బడ్జెట్ మంజూరైన నేపథ్యంలో పరిపాలన అనుమతితో సంస్థ నిధులను ఖర్చు చేయుటకు సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాల సంస్థచైర్మన్ వెంకట్ మాట్లాడుతూజిల్లావ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో పుస్తకాల విభాగాలు, పాఠకులకు అందుతున్న సేవలనుమరింతగావిస్తృతంగా చేసి తగినంతగా వసతులు కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు సమాచార శాఖ ఎ పిఆర్ఓ ఆర్ ఫక్రుద్దీన్ గ్రంధాలయ కార్యదర్శి శివ ప్రసాద్ కార్యాలయసిబ్బంది ఆర్.యస్.రాజు, శ్రీమతి రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యోగి వేమన విజ్ఞాన యాత్ర ఏఐ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్, గాండ్లపెంట,జూలై:17** కదిరి నియోజకవర్గం, గాండ్లపెంట మండలం,కటారుపల్లి గ్రామంలోని ప్రజాకవి యోగి వేమన గారి జీవసమాధి పుణ్యక్షేత్రం వద్ద కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగి వేమన విజ్ఞాన యాత్ర -- ఏఐ విజ్ఞాన్ బస్"ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, యోగి వేమన గారి జీవితం, తత్వం,నీతి బోధనలు నేటి యువతకు, ముఖ్యంగా విద్యార్థులకు చేరువ చేయాలనే సంకల్పంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కృత్రిమ మేధస్సు సాంకేతికతను వినియోగిస్తూ యోగి వేమన జీవిత చరిత్ర, ఆయన రచించిన పద్యాల సందేశం, కదిరి ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు, సంస్కృతి,చారిత్రక విశిష్టతలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు పరిచయం చేయడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. యోగి వేమన విజ్ఞాన యాత్ర ఏఐ విజ్ఞాన్ బస్" జ్ఞానం,సంస్కృతి, సాంకేతికత కలయికకు ప్రతీకగా నిలుస్తుందని,ఇది కదిరి ప్రాంత పర్యాటక రంగానికి కొత్త గుర్తింపును తీసుకువస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ బస్సు ద్వారా పాఠశాల విద్యార్థులు యోగి వేమన గారి జీవిత విశేషాలు,తాత్విక భావజాలం,నీతి సందేశాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. నేటి సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను విజ్ఞాన వ్యాప్తికి, సంస్కృతి పరిరక్షణకు, మహనీయుల ఆలోచనలను ప్రపంచానికి చేరవేయడానికి వినియోగించాలని విద్యార్థులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యోగి వేమన గారి పద్యాలు విశ్వమానవ విలువలకు ప్రతీకలని, వాటి సందేశం ప్రతి తరానికి చేరేలా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు ఎత్తున పాల్గొన్నారు.

## ట్రేలిస్ పాఠశాలపై ఇన్చార్జి డి ఈ ఓ శ్రీనివాసులు కి ఫిర్యాదు

### చేసిన, విద్యార్థి సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్.....



**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 17** ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతల బళ్లారి రోడ్డులో ఉన్న ట్రేలిస్ స్కూల్ వద్ద దాదాపు 3 గంటల పాటు మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ మాట్లాడుతూ ఒకపక్క వర్షాలు పడక కరువుతో జిల్లా ప్రజల అల్లాడుతుంటే మరోపక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో జిల్లా వాసులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ట్రేలిస్ స్కూల్ యాజమాన్యం అయితే జిల్లాలో ఎక్కడలేని విధంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, షూ, లేజర్ వంటి పరికరాలను అధిక ధరలకు విక్రవిస్తున్నారని ఇన్చార్జి డి ఈ ఓ శ్రీనివాసులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన లాభం లేకుండా పోయిందన్నారు. తామే స్వయంగా జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల వద్ద టెంట్లు వేసుకొని నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. కరువు జిల్లా లో విద్యార్థుల తల్లి తల్లిదండ్రులను అధిక ఫీజుల పుస్తకాల పేరుతో ఎందుకు దోసుకుంటున్నరాని ప్రశ్నించగా స్కూల్ యాజమాన్యం సభ్యులు అనిల్, శ్రీకాంత్ విద్యార్థి నేతలపైన చిందులు తొక్కరు, అక్కడే ఉన్న రూరల్ పోలీసులు చేసుకొని ఇరు వర్గాలను శాంతింపజేసి, స్కూల్ యాజమానులను బయటికి పంపారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో విద్యార్థులకు భోజనం తెచ్చిన తల్లిదండ్రులతో విద్యార్థినేతలు మాట్లాడారు. ఇక్కడ పుస్తకాలకు ఫీజు చెల్లిస్తే, టవర్ క్లాక్ దగ్గర జ్యోతి బుక్ స్టాల్ లో పుస్తకాలు ఇస్తారని ఫిర్యాదు చేశారు. పోలీసు వారు పాఠశాల సంస్థలను పిలిపించి విద్యార్థినేతల డిమాండ్లను రాత పూర్వంగా రాపించుకొని విద్యార్థి నేతల డిమాండ్లను రెండు మూడు రోజుల్లో విద్యార్థి తల్లిదండ్రులకు భారమైన ఫీజును తగ్గిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి నేతలు నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

# విలువల గల రాజకీయాలకు ఉన్నత శిఖరం స్వర్గీయ సత్తి వీర్రెడ్డి-కృష్ణారెడ్డి

## రామవరంలో ఘనంగా స్వర్గీయ సత్తి వీర్రెడ్డి జయంతి కార్యక్రమం

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 17:** విలువలు కలిగిన రాజకీయాలకు ఉన్నత శిఖరం స్వర్గీయ సత్తి వీర్రెడ్డి అని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వైయస్ఆర్ సిపి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. విశాఖపట్నం గౌతమి సంస్థల అధినేత సత్తి రామకృష్ణారెడ్డి, వైయస్ఆర్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి తండ్రి గారు పాలమూరు నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షులు సిడిసి మాజీ చైర్మన్ స్వర్గీయ సత్తి వీర్రెడ్డి జయంతి కార్యక్రమాన్ని రామవరం లో వీర్రెడ్డి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా సత్తివీర్రెడ్డి చిత్రపటానికి, గ్రామంలోని వీర్రెడ్డి కాంస్య విగ్రహానికి వీర్రెడ్డి అభిమానులు, వైయస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సబ్బెళ్ళ కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ స్వర్గీయ సత్తి వీర్రెడ్డి తన రాజకీయ జీవితాన్ని ఉన్నతమైన విలువలతో నడిపారని, లాలూచీ రాజకీయాల కాకుండా తాను ఇచ్చిన మాటకు విలువనిస్తూ విలువలను కాపాడుతూ తాను నడిపిన రాజకీయం మా అందరికీ ఆదర్శనీయమని, సి డి సి చైర్మన్ గా,పాలమూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా ఆయన రైతులకు అందించిన సేవలు మరువలేనివని, వీర్రెడ్డి రాజకీయ జీవితం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ఆత్మస్థైర్యంతో అద్భుత విజయాలు సాధించిన వ్యక్తిని రామవరం సర్పంచిగా, ఎంపీటీసీగా తన భార్య సత్తి వెంకయ్యమ్మ పనిచేసే గ్రామంలో పలు అభివృద్ధి పనులకు కారకలుగా నిలిచారని వీర్రెడ్డి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాడి చిన సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు నల్లమిల్లిచినసత్తిరెడ్డి(మందుల షాపు), గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమిల్లి వెంకటరెడ్డి, పీహెచ్సీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గుడిమెట్ల వెంకటరెడ్డి, కాకినాడ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ సత్తి రామారెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి, వ్యాపార ప్రముఖులు సత్తి సత్యనారాయణ రెడ్డి,కోనాల సోమసుందర రెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి, కోనాల రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి రవీంద్రరెడ్డి,సత్తి గాంధీ రెడ్డి, సత్తి పోతారెడ్డి, ద్వారంపూడి మంగిరెడ్డి పార్టీ నాయకులు టేకి వీర రాఘవ, టేకి బాబురావు, ఆదాడి అప్పారావు, మురముళ్ళ అశోక్ , నల్లమిల్లి ఎరకా రెడ్డి, పులగం వెంకట రెడ్డి, నల్లమిల్లి ఆదినారాయణ రెడ్డిపంచాయతీ పాలకమండలి మాజీ సభ్యురాలు నల్లమిల్లి సంధ్య పాలకమండల మాజీ సభ్యుడు కర్రి రామచంద్రారెడ్డి లతో పాటు పలువురు వై ఎస్ ఆర్ సి పి నాయకులు, కార్యకర్తలు సత్తి వీర్రెడ్డి అభిమానులు పాల్గొన్నారు



# ఉమ్మడి జిల్లాలో తొలి వసతి గృహం మనమే పూర్తి చేశామన్న ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్, ఆత్మకూరు, జూలై : 17** ఉమ్మడి జిల్లాలో తొలి వసతి గృహాన్ని మనమే పూర్తి చేశామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల భవనాలను ఆమె ప్రారంభించారు. దీంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. టపాసులు కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. ముందుగా ఆత్మకూరు మండల కేంద్రంలో 56 లక్షల ఎన్.హెచ్.ఎం నిధులతో నిర్మించబోవు పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆమె కస్తూరిబా జూనియర్ కళాశాలకు వెళ్లగా.. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సునీతకు ఆత్మీయ స్వాగతం పలికారు. అక్కడ 2కోట్ల 12లక్షల రూపాయల ఏ.డబ్ల్యూ.పీ నిధులతో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. కళాశాల నూతన భవనాలను పరిశీలిస్తూ.. అక్కడున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం భోజనశాలను సందర్శించి భోజనం రుచి, నాణ్యతను చూశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అనేక చోట్ల వసతి గృహాల నిర్మాణం



జరుగుతున్నప్పటికీ ముందుగా పూర్తి చేసింది మాత్రం మనమేనన్నారు. ఆత్మకూరులో ప్రారంభమైన వసతి గృహం.. కూటమి ప్రభుత్వంలో తొలి భవనంగా నిలిచిందన్నారు. విద్యాసంస్థల్లో ఏ పని జరిగినా నాణ్యతగా ఉండాలన్నదే మంత్రి నారా లోకేష్ లక్ష్యం అన్నారు. విద్య అయినా, భవనాలైనా, భోజనమైనా ఏదైనా సరే క్వాలిటీ ముఖ్యమన్నారు. పిల్లలు ఇబ్బంది పడకూడదని సోలార్ హీటర్స్ కూడా పెట్టించారన్నారు. దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణగా ఉండాలని సూచించారు. జూనియర్ కళాశాల వయసులో పిల్లల మనసు పక్కదారి పట్టించే అవకాశాలు ఉంటాయని.. ఇలాంటి వాటి పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరోవైపు పాఠశాలలో రాజకీయాలకు తావు లేదని.. ఎవరైనా సరే ఇక్కడ రాజకీయ కార్యక్రమాలు, ప్రసంగాలు ఉండకూడదన్నారు. గతంలో జగన్ రెడ్డి పిల్లలకు అందించే పుస్తకాలు, బ్యాగులు, చివరకు తిండి పదార్థాల మీద కూడా తన పేరు, ఫోటోలు వేయించుకున్నారన్నారు. మంత్రి లోకేష్ వీటికి స్వస్తి పలికి సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల ఫోటోలతో వాటిని పంపిణీ చేస్తున్నారన్నారు. 22వ తేదీ నుంచి డోనర్ యాప్ ద్వారా పూర్వ విద్యార్థులు, ప్రముఖులు, రాజకీయ నేతల నుంచి పాఠశాల అభివృద్ధికి విరాళాల సేకరణ చేపట్టినట్టు తెలిపారు. పాఠశాలకు సాయం చేస్తే.. ఐటీ మినహాయింపు కూడా ఉంటుందన్నారు. ఆత్మకూరు మండలలో ఈ రెండేళ్లలోనే సుమారుగా 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని.. ఇందులో రోడ్లు, పలు భవనాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం ఉందన్నారు. ముఖ్యంగా 3కోట్ల 27లక్షలతో మదిగుబ్బ - పి.కొత్తపల్లి రోడ్డు, 2కోట్ల 19లక్షలతో ఆత్మకూరు--కురాకులపల్లి రోడ్డు, 35 కోట్లతో తాగునీటి కొరకు సీపీడబ్ల్యూఎస్ పథకం కింద పనులు, 6కోట్ల 60లక్షలతో గొరిదిండ్ల, తోపుదుర్తి 33/11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణం చేసినట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వివరించారు...

## అధిక కండోనేషన్ ఫీజులు వసూలు చేస్తున్న బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి




**అంకుశం న్యూస్ గోరంట్ల జులై 17** గోరంట్ల మండల పరిధిలో ఉన్న బెస్ట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో కండోనేషన్ పేరుతో విద్యార్థుల నుంచి రూ.7,000 నుంచి రూ.20,000 వరకు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర, చంద్ర మాట్లాడుతూ,అటెండెన్స్, కండోనేషన్ పేర్లతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పై అనవసర ఆర్థిక భారం మోపడం దారుణమన్నారు.కండోనేషన్ ఫీజు చెల్లించలేని విద్యార్థులను ప్రాక్టికల్స్, సెమిస్టర్ పరీక్షలకు అనుమతించకుండా మానసికంగా వేధించడం వారి విద్యా హక్కులను కాలరాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.కండోనేషన్ పేరుతో వసూలు చేసిన రూ.7,000 నుంచి రూ.20,000 వరకు ఉన్న ఫీజులను వెంటనే విద్యార్థులకు తిరిగి చెల్లించాలని,ఉన్నత విద్యామండలి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ాౕాఖ జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్ూ=ౕఖీ జిల్లా కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, పి ఎస్ యు నాయకులు భరత్,శివ తదితరులు పాల్గొన్నారు

## న్యూఢిల్లీ నగరం లో “భారత్ టెక్స్” ప్రదర్శన లో ధర్మవరం పట్టు వస్త్రాలు...



**అంకుశం న్యూస్ ధర్మవరశీ జూలై 17** న్యూఢిల్లీలోని”భారత్ టెక్స్”నందు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీత జూజారే నాగరాజు తన ప్రతిభను చాటి దేశంలోనే మరోసారి మరింత గుర్తింపు పొందారు. వివరాలకు వెళితే 2026 సంవత్సరం జులై 13-17 వరకు న్యూ ఢిల్లీ లోని భారత్ మంటపం నందు జరిగిన అంతర్జాతీయ వస్త్ర వినియోగదారుల సమ్మేళనం కార్యక్రమం నందు, ధర్మవరం పట్టణానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీత జూజారే నాగరాజు ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చిన సందర్శకులకు ధర్మవరం పట్టు చీరలు, పట్టు పావడల విశిష్టతలను విశధికరించి తెలిపారు. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారికి చేనేత మగ్గముల ద్వారా తయారు చేసి అందిస్తున్న వస్త్రాల ప్రేత్యేకతలను విశధికరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత శాఖ మంత్రి వర్యులు సవిత ప్రేత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో రాష్ట్ర హస్త్ర కలల చైర్మన్ హరిప్రసాద్ గారు, డెవలప్మెంట్ కమీషనర్ బినా , ప్రముఖ సినీ రచయిత,రాజమౌళి తండ్రి విజయేశీద్ర ప్రసాద్ , రాష్ట్ర చేనేత కమీషనర్ రేఖరాణి , టీటీడీ బోర్డు మెంబెర్ సుచిత్ర యెల్ల గ పాల్గొన్నారు. అతిథులందరికి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమలను డిజైనర్ జూజారే నాగరాజు అందజేసి, తదుపరి ముఖ్య అతిథులను అందరిని వారు సత్కరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత- గ్రీవెన్స్ సెల్‌లో అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 17:** రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగం (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మొత్తం 38 అర్జీలు అందాయి. అర్జీదారుల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించిన మంత్రి సుభాష్, ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ..ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ వారి జీవితాల్లో ఆనందం నింపేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ గా బాధ్యతలు చేపట్టిన కోమలి ని సత్కరించిన సూపరింటెండెంట్ డాక్టర్ రామ గుర్రెడ్డి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 17:** అనపర్తి ఏరియా ఆసుపత్రిని నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోమలి సందర్శించారు. శుక్రవారం డిఎంహెచ్ఓ డాక్టర్ కోమలి అనపర్తి ఏరియా ఆసుపత్రి సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి శుభ్రత పరిశీలించారు.ఈ సందర్భంగా అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎంహెచ్వో కోమలి ని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కి ఎంపికైన జిబిఆర్ విద్యార్థులు







**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 17:** జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రకటించే ఏపీ సైనింగ్ స్టార్స్ అవార్డ్స్ 2026 కు అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి తెలియజేసినారు ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో డి ఎస్ వీర పూజిత 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి ఈ అవార్డుకు ఎంపిక అయినది అలాగే సీఈసీ విభాగంలో ఎం ప్రజ్ఞసరీన్ 1000 కి 961 మార్కులు సాధించి ఈ షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కు ఎంపికైనట్లు ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు ఇంటర్మీడియట్ అకడమిక్ డైరెక్టర్ జి జగన్నాథరెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి వీరంతా ఆ ఇరువురిని అభినందించి వారికి తర్ఫీదునిచ్చిన అధ్యాపక బృందాన్ని అభినందించారు వీరి ఇరువురికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే నగదు ప్రోత్సాహకము మరియు ఇతర ప్రోత్సాహకాలు లభిస్తాయి

## ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే సునీత ఫోకస్



**అంకుశం న్యూస్, ఆత్మకూరు, జూలై : 17** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ముందుకు సాగుతున్నారు. ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను ఓపిగ్గా వింటూ .. కొన్నింటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, పింఛన్లు, కమ్యూనిటీ భవనాలు, గ్రామ పంచాయతీలకు సంబంధించినవి ఉన్నాయి. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి కచ్చితమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.